నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన మండలంలో శుక్రవారం ఉదయం ఆరు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు అమలాపురం ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్స్‌లో పలు మరమ్మతు పనులు నిమిత్తం మండలంలోని కాట్రేనికోన, నడవపల్లి, కుండలేశ్వరం, గద్దేనపల్లి, కొప్పికుంట, దొంతుకుర్రు, పండి పల్లం, కందికుప్ప, పల్లంకుర్రు, బలుసుతిప్ప, అగ్రహారం, పెనుమల్ల, సావరం, లక్ష్మీవాడ, బంటుమిల్లి, ఉప్పూడి, వేట్లపాలెం, అడవిపేట, జికె పోర, సిహెచ్.యానాం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు అందరూ ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

కాలువలు ఇలా.. సాగు ఎలా..

- కాలుష్యంతో పంట కాలువలు
- చెత్తా చెదారంతో నిండిన వైనం
- పలు శాఖల బాధ్యతారాహిత్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

వ్యవసాయం సాఫీగా జరగాలంటే అందుకు మెరుగైన సాగునీటి వసతి అవసరం. ఎటువంటి సమస్యలూ లేకుండా ఉండాలి. కాలువలు చెత్త నిలయాలకు కేంద్రాలుగా కాక రెవెన్యూ కాలువలు, అనధికార లే ఔట్లతో ఆక్రమణలకు గురికావడమే కాక కుదించుకుపోవడంతో సాగు నీటి పారుదల క్రమేపీ తగ్గిపోయి శివారు భూములకు సాగునీరు అందని పరిస్థితులు చక్కదిద్దాలంటే నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పంచాయతీ అధికారులు, రైతులు, రైతు సంఘాలు, సమన్వయంతో పని చేయాలి. కొన్నేళ్ళుగా ఆ పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్య పాలక ప్రభుత్వాలు నీటిపారుదలపై పూర్తిస్థాయిలో దష్టి సారించకపోవడం స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కాలువలు మురుగు కూపాలుగా మారుతున్న దుస్థితి నెలకొంది.

పి.గన్నవరం నియోజకవర్గం పరిధిలో మామిడికుదురు పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి మండలాల పరిధిలో మొత్తం వరి విస్తీర్ణం 24,745 ఎకరాల ఆయికట్టు కాలువ జలాలు మీద ఆధారపడి సాగవుతోంది. పంట కాలువలు ఆక్రమణలకు గురై కొన్ని చోట్ల కుదించుకుపోవడం, కొన్నిచోట్ల గుర్రపుడెక్కతో మూసుకుపోయి ఉండడం మరికొన్ని ప్రాంతాలలో సమీపంలోని నివాసిత ప్రాంతాలు చెత్తాచెదారం కాలువలలో పడవేయడం నీటిపారుదలకు ఆటంకంగా మారి శివారు ప్రాంతాలకు సాగునీరు అందని దుస్థితి నెలకొంది. స్లూయిజ్‌లు, ఆప్ టేక్‌లు పాడైపోవడంతో సాగునీటి క్రమబద్ధీకరణ క్రమం తప్పుతోంది.

తాటిపాక సమీపంలో ఈదరాడ కాలువ దుస్థితి

పి.గన్నవరం ప్రధాన పంట కాలువలు ద్వారా రాజోలు, కడలి, మానేపల్లి, ప్రధాన ఛానల్ ద్వారా సుమారు 13 వేల ఎకరాల ఆయకట్టు సాగునీరుతో పాటు కొమరాడ, ఈదరాడ, మానేపల్లి, తాటిపాక, ములికిపల్లి, గుడిమెల్లంక, అంతర్వేది, అంతర్వేదిపాలెం, సమగ్ర రక్షిత మంచినీటి ప్రాజెక్టులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు కూడా ఇదే నీరు తాగునీరుగా సరఫరా అవుతోంది. డ్రైనేజీలు కన్నా కాలువలు హీనంగా మారుతున్నా కాలువల చెంత నివాసగహాలలో లిటన్స్ గొట్టాలు ఇళ్లలో మురుగునీరు గొట్టాలు కాలువలలోకి అమర్చుతున్నవారిని, చెత్త కుప్పలు కాలువలలోకి వేసే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. పి.గన్నవరం ప్రధాన పంట కాలువలలో వైవి.పాలెం సమీపంలో కొట్టుకొచ్చిన వ్యర్థాలు, గుర్రపు డెక్క, అడ్డుపడిపోవడంతో దుర్వాసనలు వ్యాపిస్తున్నాయని సమీపంలోని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాలు చెత్తాచెదారం పేరుకుపోయి ప్రవాహ వేగాన్ని అడ్డుకుంటున్నాయి. వీటిని తొలగించాలని రైతులు కోరుచున్నారు.

తాటిపాకలో ప్రధాన పంటకాలువ దుస్థితి

కాలువల స్వచ్ఛతపై దృష్టి సారించాలి

ఒకప్పుడు పంట కాలువనీరు సాగునీరుగానే కాక వ్యవసాయ పనుల సమయంలో తాగునీరుగా, గృహ అవసరాలుగా వినియోగించుకునేవారు. ప్రస్తుతం పంట కాలువలు పరిస్థితులు తలకిందులయ్యాయి. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంగా పనిచేసి కాలువల స్వచ్ఛతపై దష్టి సారించాలి.

- ఆరుమిల్లి లాల్ బాబు, మొండిపులంక, పి.గన్నవరం

అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు..

పంట కాలువలు మురుగు కూపాలుగా మారకుండా చర్యలు చేపట్టాల్సిన పంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, ఇరిగేషన్, డ్రైనేజీ, పొల్యూషన్ బోర్డు, ఎన్విరాన్‌మెంట్ బోర్డు అధికారులు, చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నందున జల కాలుష్యం ఉత్పన్నమవునతోంది. తాగునీటి వనరులు సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

- మద్దాల నాగబాబు, లూటుకుర్రు, మామిడికుదురు.

సమస్యలపై అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం, మండపేట, ముమ్మిడివరం

అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ కపిలేశ్వరపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.బేబీ, సిహెచ్.రాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, రూ.5 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, బకాయి ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్ల వినతిపత్రాన్ని ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేశారు. అంగన్‌వాడీ సెంటర్స్ లీడర్లు ఎం.జానకి దేవి, వజ్రం, ధనలక్ష్మి, దేవి, వీరలక్ష్మి, వెంకటరత్నం అధిక సంఖ్యలో అంగనవాడీలు పాల్గొన్నారు. రాయవరంలో అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు అంగన్వాడీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముమ్మిడివరంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముమ్మిడివరం ప్రాజెక్ట్ కార్యదర్శి కె.వెంకటలక్ష్మి, గుత్తుల హైమావతి, జి.అనంతలక్ష్మి, కె.విజయ, భాగ్యలక్ష్మి, శ్యామల, రత్నకుమారి, శైలజ, మంగా యమ్మ, తలుపులమ్మ పాల్గొన్నారు.

రాయవరంలో..

కపిలేశ్వరపురంలో..

ముమ్మిడివరంలో..

బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గంలో బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని బిసి సేన జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కష్ణయ్యకు నియోజకవర్గం మైనార్టీ బిసి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్ బిసి భవన్‌లో ఆర్.కష్ణయ్యను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో 40 వేలకు పైగా బిసి విద్యార్థులు చదువుకుంటున్నారని, పోటీ పరీక్షలు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4 వంటివి రాసేందుకు కోచింగ్‌కు వెళ్లేందుకు తగిన ఆర్థిక స్థోమత లేకపోవడం తో చాలా ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. విద్యార్థులను దష్టిలో పెట్టుకుని స్టడీ సర్కిల్ సెంటర్‌ను రామచంద్రపురం పట్టణం లో ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలం వెంకటేష్ ముదిరాజ్, కె.శ్రీనివాస్ యాదవ్, ఎస్.శంకర్ గౌడ్, పి.రామకష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న బిసి నాయకులు

మిల్లర్స్ నుంచి సొమ్ములు రికవరీ చేయాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

రైతుల నుంచి రైస్ మిల్లర్స్ చేసిన అక్రమ వసూళ్ళు తిరిగి రైతులకు చెల్లించాలని జెడ్‌పి మాజీ చైర్మన్ నామన రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబాజీపేటలో బాబులు మిల్లు వద్ద టిడిపి ఆధ్వర్యంలో గురువారం రైతు గెలవాలి- వ్యవసాయం నిలవాలి సమావేశాన్ని నిర్వహించారు. పంట మునిగింది - పరిహారం చెల్లించండి వినూత్న సర్వే నమోదు కార్యక్రమం నిర్వహించి రైతు సమస్యలు చర్చించారు. నియోజవర్గ రైతు అధ్యక్షులు గంగుమళ్ల వీరభద్రరావు మాట్లాడుతూ రైతుకు కష్టం వచ్చినప్పుడు చంద్రబాబు నాయకత్వంలో టిడిపి రైతులకు అండగా నిలుస్తుందనే బావన రైతులలో కలిగించాలన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నికైన నాగాబత్తుల శాంతా కుమారి సుబ్బారావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీనురాజు, గూడాల ఫణి, డొక్కా నాగబాబు, ఆరుమిల్లి లాల్ బాబు, మద్దాల నాగబాబు, డివివి.సత్యనారాయణ, జివి.రాఘవులు, బొంతు పెదబాబు, మట్టపర్తి రామకృష్ణ, రవణం రాము, మద్దాల సుబ్బారావు, చొల్లంగి సత్తిబాబు, సత్యనారాయణ, ఎస్.పెద్దిరాజు, కుడిపూడి బుజ్జి, కె.నాగభూషణం, సుధా బాబ్జి, పబ్బినీడి రాంబాబు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వీరభద్రరావు

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకోసం ప్రభుత్వం ఉచితంగా ప్రవేశపెట్టిన వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తాతపూడి సర్పంచ్ గూటం శ్రావణి, ఎంపిటిసి జిత్తుక వెంకటలక్ష్మి అన్నారు. గురువారం కపిలేశ్వరపురం మండలంలోని తాతపూడి సచివాలయం వద్ద నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. అంగర పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జె.ప్రియాంక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పలు వ్యాధులకు సంబంధించి గ్రామంలోని 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెల్త్ సూపర్వైజర్ పి.సురేష్, టి.మేరీ మణి, ఎంఎల్ హెచ్‌పి కె.దీప్తి, 104 సిబ్బంది, ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కార్టూ'నిజం'



కౌలు రైతులకు రుణ సదుపాయం

ప్రజాశక్తి-మండపేట

కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా ఎటువంటి రుణ సౌకర్యాలు లేకపోవడంతో వ్యవసాయానికి పెట్టుబడికి లేక అనేక మంది అప్పులపాలై ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి కౌలు రైతులను గుర్తించి రుణ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కౌలు రైతులను గ్రూపులుగా గాని, వ్యక్తిగతంగా గాని రుణాలు ఇచ్చేందుకు పైలట్ ప్రాజక్టుగా మారేడుబాకను ఎంపిక చేసినట్లు మండపేట మండల వ్యవసాయ శాఖ అధికారి ఏసుబాబు తెలిపారు. గతంలో బ్యాంకుల్లో ఎటువంటి అప్పులు లేకుండా లేదా తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లించిన కౌలు రైతులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ముందుగా గ్రామసభలు నిర్వహించి అర్హులను గుర్తిస్తారని తెలిపారు. ఎన్ని ఎకరాలు కౌలుకు చేస్తున్నారు. ఎప్పటి నుంచి చేస్తున్నారు వంటి వివరాలు విఆర్వో నివేదిక ఇచ్చిన తరువాత తహసీల్దారు పరిశీలించి ఆయన అంగీకారంపై బ్యాంకులకు సిఫార్సు చేస్తారు. సాధారణంగా ఎకరానికి రూ.42 వేలు రుణాలు ఇస్తే అందులో 75 శాతం కౌలు రైతులకు ఎటువంటి బ్యాంకు గ్యారంటీ లేకుండా ఇస్తారని తెలిపారు. మారేడుబాకలో 102 మంది కౌలు రైతులు ఉండగా వారిలో 24 మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న హీరో విశ్వక్సేన్

ద్రాక్షారామలో సినీ హీరో విశ్వక్సేన్

ప్రజాశక్తి-రామచంద్రపురం

సినీ హీరో విశ్వక్సేన్, సినీ దర్శకుడు కష్ణ చైతన్య గురువారం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి విచ్చేశారు. సితార ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై నిర్మించే నూతన చిత్రాన్ని నిర్మించేందుకు ఇక్కడకు వచ్చినట్టు హీరో దర్శకులు తెలిపారు. ఆలయానికి వచ్చిన వీరికి ఆలయ ఇఒ తారకేశ్వరరావు, వాద్రేవు సుందర రత్నాకర్ ఘన స్వాగతం పలికారు. వారు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. 15 రోజులపాటు రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోనూ కోనసీమ ప్రాంతంలోనూ నూతన చిత్ర నిర్మాణం చేస్తామని వారు వివరించారు. ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నట్లు వారు వివరించారు.

ఘనంగా రావులమ్మ జాతర

ప్రజాశక్తి - అంబాజీపేట

వాకలగరువు గ్రామ దేవత శ్రీరావులమ్మ అమ్మవారి జాతర బుధవారం రాత్రి గరగ నత్యాలు, బాణసంచా కాల్పులతో ఘనంగా నిర్వహించరు. అమ్మవారికి గ్రామస్థులు నైవేద్యాలు సమర్పించారు. ఇతర ప్రాంతాలలో ఉన్న ఆ ఊరి ఆడపడుచులు రావులమ్మ వారిని దర్శించుకొని మొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో తీర్థం జరిగేలా నిర్వాహక కమిటీ చర్యలు తీసుకుంది.

భీమేశ్వర స్వామికి రూ.12.27 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రముఖ పుణ్యక్షేత్రం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోని హుండీలను గురువారం లెక్కించారు. మార్చి నెల నుండి 80 రోజులకు రూ.12,27,043 లు ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పితాని తారకేశ్వరరావు తెలిపారు. రామచంద్రపురం దేవాదాయ శాఖ తనిఖీదారు ఆర్.బాలాజీ రామ్ ప్రసాద్ వెంటూరు దేవాలయం ఇఒ శ్రీదేవి, వెల్ల కార్యనిర్వాహణాధికారి ఎంవివి.సత్యనారాయణమూర్తి సమక్షంలో హుండీలు తీసి లెక్కించారు.

మెరిట్ విద్యార్థులకు పురస్కారాలు

జగనన్న ఆణిముత్యాలు పథకంలో భాగంగా జిల్లాలో పలుచోట్ల ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రామచంద్రపురం నియోజవర్గం పరిధిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ గురువారం ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కళాశాలలో చదివే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో ప్రోత్సాహకరమైన విధానాలు అవలంబిస్తున్నారన్నారు. వీటినివిద్యార్థులు సద్వినియోగం చేసుకుని మరింతగా రాణించి తమ ప్రతిభ పాటవాలతో అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ సింధు సుబ్రహ్మణ్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు. ఇంటర్, టెన్త్‌లో ప్రతిభ కనబరిచిన 8 మందికి మొదటి బహుమతిగా రూ.15 వేలు, రెండవ బహుమతిగా రూ.10 వేలు, మూడవ బహుమతిగా రూ.5వేల నగదు పురస్కారంతో పాటు శాలువా, ప్రశంసా పత్రం అందించారు. **అంబాజీపేట** విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలు సద్వినియోగం చేసుకుని మరింతగా రాణించి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట హైస్కూల్‌లో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం గా నూతన బాధ్యతలు తీసుకున్న మోకా ప్రకాష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంఇఒలు కె.హెలెనా, జె.కనకదుర్గ, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, వైస్ ఎంపిపి ఎస్.భార్గవి, పాల్గొన్నారు. **అయినవిల్లి** స్థానిక ఎస్.ఎన్.వి.ఆర్.ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపులలోనూ ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ దేవరపు శ్రీనివాసరావు తెలిపారు. అంబాజీ పేటలో నియోజకవర్గ స్థాయిలో ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో కళాశాల విద్యార్థులకు పురస్కారాలు అందజేసినట్టు తెలిపారు. ఎంపిసిలో మేడిశెట్టి గౌరీలక్ష్మి రుక్మిణి 935/1000, బైపిసి గ్రూపులో బడుగు ఇయాసేన్ 840/1000, హెచ్.ఇ.సి.గ్రూపులో కాశి వెంకటేష్ 561/1000 అత్యధిక మార్కులు సాధించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌ఏబెల్, కె.సంతోష్ కుమార్, ఎంఇఒ జెవివి కనకదుర్గ, జెడ్‌పిటిసి గన్నవరపు శ్రీనివాస్, వైస్ ఎంపిపి బయ్యా చినబాబు, బొంతు శ్రీను, కాశి సత్యనారాయణ, వార లక్ష్మీనరసింహ రామ్, కుసుమ సునీల్, మద్దింశెట్టి రాము, మట్టపర్తి రామారావు, కోకిల శ్రీను, పచ్చిమాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


పురస్కారాలు అందజేస్తున్న మంత్రి వేణు

ఎంసెట్‌లో మండపేట విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

ఇటీవల విడుదలైన ఎంసెట్ పరిక్ష ఫలితాల్లో ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనుబరిచినట్లు కళాశాల డైరెక్టర్ చిర్ల జె.సుబ్బిరెడ్డి తెలిపారు. అగ్రికల్చర్ విభాగంలో 481వ ర్యాంకు పెద్దింశెట్టి సమలత, 1999వ ర్యాంకు అప్పలాభక్తుల వినయ చంద్రిక సాధించగా ఇంజనీరింగ్ విభాగంలో ఐదువేలలోపు 10 మంది విద్యార్థులు, 20 వేల లోపు ర్యాంకులు 44 మంది విద్యార్థులు సాధించారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, కార్యదర్శి కృష్ణదీపక్ రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

ఎంసెట్, ఇంటర్ ఫలితాల్లో ఎంపిఎస్ హవా

ఎంసెట్, ఇంటర్ ఫలితాల్లో ఎంపీఎస్ హవ సాగించినట్లు ఎంపిఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు తెలిపారు. ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో జూనియర్ ఇంటర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్‌లతో సత్తా చాటారు. ఎంసెట్‌లో ఎంపిఎస్ విద్యార్థి విన్నకోట సత్య సాయి తేజ 1903వ ర్యాంక్‌తో మండపేట టౌన్ ఫస్ట్, మేకా మేఘ శ్యాం 3796వ ర్యాంక్, పర్వతిన సాయి సుభాష్ 5294వ ర్యాంక్, శలా కేశవ కుమార్ 6623వ ర్యాంక్, మరిడి లక్ష్మీనారాయణ 6856వ ర్యాంక్ సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, స్కూల్ ప్రిన్సిపల్ గణేష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలను అభినందిస్తున్న ఎస్ఐ అశోక్

ఎన్.కొత్తపల్లిలో జన్‌భాగిదారీ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పిల్లలకు మొదటి ఆరేళ్లు అత్యంత విలువైనవి కావడంతో ఈ వయసులో తెలివితేటలు వికసింప చేసుకునేందుకు అంగన్‌వాడ కేంద్రాల్లో జన భాగీదారి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గురువారం ఎన్.కొత్తపల్లి సచివాలయ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో జన భాగీదారి కార్యక్రమాన్ని పిల్లలకు నిర్వహించారు. పుస్తకాలతో ఆటపాటల ద్వారా విద్యను అందించారు. ఈ కార్యక్రమంలో జె.భద్రకాళి, బి.భారతి, ఐ.విజయ కుమారి, ఎం.భాగ్యలక్ష్మి, జి.జానకమ్మ, ఎ.దేవి పాల్గొన్నారు.

దిశ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-మండపేట

మహిళల పాలిట వరం దిశ యాప్ అని సిఐ శివగణేశ్ అన్నారు. స్థానిక కలువపువ్వు సెంటర్లో గురువారం వాహన దారులకు దిశ యాప్ వినియోగంపై పోలీస్ సిబ్బంది అవగాహన కలిగించారు. యాప్‌ను ఒటిపి ద్వారా డౌన్‌లోడ్ చేయించారు. మహిళలు ఒంటరిగా ఆటోల్లో, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేయాల్సి వస్తే అనుమానం లేదా భయం వేస్తే ట్రాక్ మై ట్రావెల్ యాప్ బటన్ నొక్కిన వెంటనే వెంటనే పోలీసులకు సమాచారం అందిన 5 నిమిషాల్లో వస్తారని తెలిపారు. ఆపద నుండి బయట పడవచ్చన్నారు. మహిళలతో పాటు పురుషులు కొన్ని ప్రమాద సమయాల్లో యాప్ డౌన్లోడ్ చేసుకోవచ్చు ఇదే కాకుండా అనేక రకాల సేవలు పొందవచ్చని తెలిపారు.

ఎస్‌టియు ఉపాధ్యాయ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆలమూరు

ఎస్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన ఉపాధ్యాయ డైరీని మండల విద్యాశాఖాధికారి డి.మురళీ సత్యనారాయణ గురువారం ఆవిష్కరించారు. ప్రస్తుత విద్యావిధానానికి అనుగుణంగా ఉపయుక్తంగా ఉన్న డైరీ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడూ కచ్చితంగా రోజు వారి బోధనా విషయాలను డైరీలో నమోదు చేయాలని తెలిపారు. మండలంలో ఉన్న ఉపాధ్యాయులకు ఉచితంగా డైరీని పంపిణీ చేస్తున్న సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఎస్.వి.వంశీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.ఎన్.వి.దుర్గాప్రసాద్, ఆర్థిక కార్యదర్శి కెఎస్ఎన్.మూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ రాజగోపాల్, జిల్లా ఆర్థిక కార్యదర్శి సుదర్శన్ చక్రవర్తి, జిల్లా అదనపు కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఇఒ

నేరాలు ఘోరాలు

బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి-రాజానగరం

ఏడేళ్ల బాలికపై ఒక కామాంధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఆసుపత్రికి తరలించారు. దీనిపై బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. రాజానగరం జాతీయ రహదారి పక్కన కాలనీలో దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు. తల్లిదండ్రులు పనిలోకి వెళ్లడంతో వీరిద్దరూ ఇంటి బయట ఆడుకుంటున్నారు. వీరి ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న పేక మీరావల్లి గురువారం రాత్రి ఆడుకుంటున్న అక్కచెల్లెళ్లకు అన్నం పెడతానని ఇంటికి తీసుకుని వెళ్లాడు. అక్కడ అత్యాచారానికి ప్రయత్నించడంతో ఆమె భయపడి పారిపోయింది. వెంటనే ఏడేళ్ల చెల్లిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. చిన్నారికి తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు గమనించి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పేక మీరావల్లిది ద్వారపూడి గ్రామం. అతడికి ఇద్దరు పిల్లలు, భార్య స్థానిక సచివాలయంలో వాలంటీర్‌గా పని చేస్తోందని స్థానికులు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

800 కేజీల పిడిఎస్ బియ్యం స్వాధీనం

రాజమహేంద్రవరం : కొవ్వూరు మండలం కాపవరంలో 800 కేజీల పిడిఎస్ బియ్యం తరలిస్తున్న ఆటోను సీజ్ చేసినట్లు రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ తెలిపారు. రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాల్లో చౌక బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్ లోవకుమార్ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

రామచంద్రపురం : రామచంద్రపురం పట్టణంలో జరిగిన దొంగతనం కేసులు పోలీసులు చేదించారు. మాచవరం గ్రామానికి చెందిన నల్లమిల్లి దారా రెడ్డి అనే వ్యక్తి బ్యాంకు నుంచి డ్రా చేసుకున్న నగదును దొంగలు అపహరించగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రామచంద్రపురం ఎస్ఐ డి.సురేష్ బాబు సిఐ దుర్గారావు ఆధ్వర్యంలో దొంగలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ కార్యాలయంలో డి.ఎస్.పి టీఎస్ ఆర్కే ప్రసాద్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ చెందిన ముఖేష్ కుమార్, రోహిత్ కుమార్ దొంగతనానికి పాల్పడి దారా రెడ్డి బండి డిక్కీలో ఉంచిన 3.55 లక్షలు నగదు అపహరించారని తెలిపారు. సిసి కెమెరాలు ఆధారంగా వేగంగా నిందితుల్ని అరెస్టు చేశామని ఆయన వివరించారు. నిందితులు తాపేశ్వరం వద్ద ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. గురువారం పసలపూడి వద్ద పోలీసు తనిఖీలు నిర్వహిస్తుండగా వీరిని గుర్తించి అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు.

పంట కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

సామర్లకోట రూరల్ : సామర్లకోట మండలం వికె.రాయపురం - మాధవపట్నం వెళ్లే కెనాల్‌రోడ్డులోని పంటకాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. మహిళ వయస్సు 55 ఏళ్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతురాలి శరీరంపై నీలం రంగు జాకెట్టు, నలుపు, గులాబీ రంగు డిజైన్ గల చీర ఉందన్నారు. ఘటనా స్థలాన్ని సామర్లకోట ఎస్ఐలు చిత్రాడ గోపాలకృష్ణ, తోట సునీత పరిశీలించారు. తెలిసిన వారు 9440796568, 7013004400 నెంబర్లను సంప్రదించాలన్నారు.

సారా బట్టీలపై దాడి

పెద్దాపురం : దివిలి గ్రామంలోని సారా బట్టీలపై గురువారం ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదు లీటర్ల సారాతో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రకష్ణ తెలిపారు. అనంతరం దివిలి గ్రామంలో నిర్వహించిన పరివర్తన కార్యక్రమంలో ప్రజలకు సారా అనర్థాలపై అవగాహన కల్పించామన్నారు.

మత్స్యకారుడు గల్లంతు

యు.కొత్తపల్లి : అమీనాబాద్ హార్బర్ నుంచి గురువారం ఉదయం వేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతయ్యాడని స్థానిక మత్స్యకారులు తెలిపారు. గంతి ప్రభుదాసు బోట్‌లో నలుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో బోట్ ప్రమాదానికి గురైంది. ముగ్గురు మత్స్యకారులు సురక్షితంగా రాగా ఎజ్జల అప్పారావు(60) గల్లంతైనట్లు తెలిపారు. తోటి మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

యానాం : స్థానిక జిఎంసి బాలయోగి వారధి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైనట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి చామనచాయ రంగులో ఉన్నాడని తెలిపారు. తెలుపు రంగు చొక్కా ధరించాడని, ఐదున్నర అడుగుల ఎత్తు ఉంటాడని మతదేహాన్ని జిజిహెచ్ మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. సన్ స్ట్రోక్ కారణంగా మతి చెందినట్లు గుర్తించారు. వివరాలు తెలిస్తే యానాం పోలీస్ స్టేషన్ 0884 2321233 నెంబర్ కి సమాచారం అందించాలన్నారు.

నాటికలతో సమాజం ప్రభావితం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నాటికలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్ అధ్యక్షుడు దంటు భాస్కరరావు అన్నారు. కాకినాడ యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్‌లో కాకినాడ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. గురువారం టిజి.రామనాథం కళా ప్రాంగణాన్ని దంటు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామనాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యంగ్మెన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు పివి రావు, ప్రధాన కార్యదర్శి ముంజులూరు విశ్వేశ్వరరావు, ఇంకా నాయకులు ఎస్.సి.సాల్మన్, కాకినాడ సీపోర్ట్ సిఇఒ మెర్ల మురళీధర్, నాగిరెడ్డి సతీష్, మార్ని జానకిరామ్‌చౌదరి, చింతపల్లి సుబ్బారావు, కె.కృష్ణారావు, ఎన్.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. నాటక రంగంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న కాకినాడ నగరంలో నాటక ప్రదర్శన నాటక ప్రదర్శనలు నిర్వహించడం ఆనందకరమని దంటు పేర్కొన్నారు. మొదట ప్రదర్శనగా విశాఖ తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో 'నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత' అనే నాటికను ప్రదర్శించారు. పిటి మాధవ్ రచన చేయగా వలసాని కృష్ణ ప్రసాద్ దర్శకత్వం వహించారు. వివాహేతర సంబంధాల వల్ల కుటుంబ వ్యవస్థ ఎలా నాశనం అవుతుందో ఈ నాటకంలో చూపారు. అనంతరం నటుడు దర్శక ప్రయోక్త వైఎస్.కృష్ణేశ్వరరావు ఘనంగా సత్కరించారు. రెండో ప్రదర్శనగా పోపూరు నిడుబ్రోలు వారి రసరూప ఆధ్వర్యంలో 'కాపలా' అనే నాటికను ప్రదర్శించారు. దీనికి ఎల్లాప్రగడ భాస్కరరావు రచన చేయగా జీవి మనోహర్ మూల కథను అందించారు. వైఎస్.కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించారు. సమాజంలో ఎంతో ఉన్నతమైన వ్యక్తులు కూడా కొన్ని అనివార్య పరిస్థితుల్లో తప్పులు చేస్తూ ఉంటారు. వ్యక్తులకు వ్యవస్థలకు ఎంతటి కాపలా ఏర్పాటుచేసిన నేరాలు జరుగుతూనే ఉన్నాయనే ఇతివృత్తంతో ఈ నాటిక సాగింది.

విశ్శబ్దమా నీ ఖరీదు ఎంత? నాటికలో సన్నివేశం

కాపలా నాటికలో ఓ సన్నివేశం

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రణాళిక : సిఐ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సిగ్నల్ వ్యవస్థను రూపొందించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని తుని పట్టణ సిఐ ఎం.నాగ దుర్గారావు తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో ఈ నెల 14న 'తుని పట్టణంలో కానరాని ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాదరాజుతో మున్సిపాలిటీ కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగ దుర్గారావు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఇప్పటికే తుని మార్కెట్ యార్డ్ సమీపంలో రోడ్డుపై వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్న వారిని ఖాళీ చేయించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నామని అన్నారు. గొల్ల అప్పారావు సెంటర్, రామా టాకీస్ మార్కెట్ యార్డ్ సెంటర్ రామా టాకీ సెంటర్ వద్ద పోలీసులతో ట్రాఫిక్కు క్రమబద్ధీకరిస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్‌రాజు మాట్లాడుతూ ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్న ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యలపై సోషల్ మీడియాలో కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇది సరైన విధానం కాదని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ నాగదుర్గారావు హెచ్చరించారు.

ఆదిత్య యూత్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య యూత్ రెడ్ క్రాస్ యూనిట్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. 268 మంది విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి అనుమతి ఇచ్చిన కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డికి యూత్ రెడ్ క్రాస్ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ పి.శివకుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయొచ్చన్నారు.

నీట్‌లో సత్తా చాటిన ప్రసన్న

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామానికి చెందిన తాడాల ప్రసన్న లక్ష్మి సత్య నీట్‌లో సత్తా చాటింది. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 12,255వ ర్యాంక్, లోకల్ కేటగిరీలో 1,419 ర్యాంక్ సాధించింది. 720 మార్కులకు 634 మార్కులు సాధించింది. మొదటి ప్రయత్నంలో మంచి ర్యాంక్ సాధించినప్పటికీ మరింత పట్టుదలతో చదివి మెరుగైన ర్యాంక్ సాధించి అత్యుత్తమ కళాశాలలో చేరుటకు అర్హత సాధించడం ఆనందంగా ఉందని సత్య తెలిపింది. సత్య తండ్రి వీరవెంకట సత్యనారాయణ ప్రయివేట్ ఉద్యోగి కాగా తల్లి వెంకటలక్ష్మి గహిణి. తల్లిదండ్రులు, బాబాయ్ సత్తిరాజు ప్రోత్సాహంతో ఈ ఘనత సాధించానని ఆమె తెలిపింది. ఆమెను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గహనిర్మాణ సంస్థ చైర్మన్ దవులూరి దొరబాబు, జాతీయ ఉపాధ్యాయులు తోటకూర సాయి రామకష్ణ, పెదబ్రహ్మదేవం వార్డ్ సభ్యురాలు తోటకూర దుర్గా లక్ష్మి తదితరులు అభినందించారు.

శ్రమజీవికి దన్నుగా శ్రీశ్రీ సాహిత్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

శ్రీశ్రీ సాహిత్యం శ్రమజీవికి వెన్నుదన్నుగా నిలిచిందని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు అన్నారు. సాహితీ స్రవంతి, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో గురువారం ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు అధ్యక్షతన జరిగిన శ్రీశ్రీ 40వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. శ్రమజీవులకు అండగా తెలుగు సాహిత్యాన్ని కొత్త పుంతలు తొక్కించిన మహాకవి శ్రీశ్రీ అన్నారు. ఆయన యువ కవులకు మార్గ నిర్దేశకులయ్యారన్నారు. తొలుత శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో దారపురెడ్డి కృష్ణ, మంతెన సత్తిబాబు, దారపు రెడ్డి సత్యనారాయణ, సిరపరపు శ్రీనివాస్, నీలపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

యువగళంలో పాల్గొన్న జ్యోతుల నవీన్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో టిడిపి కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. ఈ పాదయాత్ర కోస్తా ఆంధ్రలోకి ప్రవేశించింది. ఇప్పటికే 124, రోజులు, 44, నియోజకవర్గాలు, 108, మండలాలు, 943, గ్రామాలు, సుమారు 1600 కిలోమీటర్లు పూర్తిచేసుకుందని ఆయన తెలిపారు. ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డివైఇఒకు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగ సూరిబాబు మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమైనా నేటికీ చాలా పాఠశాలలకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, విద్యా కానుక కిట్లు ఇంకా అందలేదన్నారు. కావున అన్ని పాఠశాలకు విద్యా కానుక కిట్లు అందించాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రయివేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ అమ్మకాలు చేయకూడదన్నారు. కాని ఇది ఎక్కడా అమలు కావట్లేదన్నారు. తమ పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. వెంటనే ఇలాంటి పాఠశాలలపనై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దినేష్ కుమార్, నగర ఉపాధ్యక్షుడు సాహిత్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నిర్ణీత గడువులో అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ

రెవెన్యూ సేవలు, ప్రజా అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశంలో ఆర్‌డిఒ ఎన్‌వివి.సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో డివిజన్‌కు సంబం ధించిన వివిధ రెవెన్యూ అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియ డివిజన్‌లో మొదటి దశలో 113 గ్రామాల్లో పూర్తి అయ్యిందన్నారు. రెండవ దశ రీసర్వేకి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జగనన్నకి చెబుదాం స్పందన ప్రజా సమస్యల పరిష్కారానికి వచ్చే దరఖాస్తులపై నిర్ణీత గడువులో చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ ఎడిబి రోడ్డు విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాల న్నారు. రైతాంగానికి అవసరమైన కౌలు హక్కు పత్రాలు సిద్ధం చేయాలన్నారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు, కోర్టు కేసులు తదితర రెవెన్యూ అంశాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, డిటిలు, రీస్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, పరిపాలనాధికారి జి.వరహాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

వృద్ధులను ఆదరించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి కుటుంబంలో వృద్ధులను ఆదరించటం ద్వారా సమాజ గౌరవాన్ని నిలపాలని వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణమూర్తి అన్నారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరిగిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. వృద్ధుల సంక్షేమాన్ని, వేధింపుల నివారణను ఐక్యరాజ్య సమితి ప్రణాళికలో చేర్చిందన్నారు. భారతదేశంలో 16 సంవత్సరాలుగా, రాష్ట్రంలో 12 సంవత్సరాలుగా ఈ అవగాహన దినోత్సవ సదస్సులు నిర్వహిస్తు న్నార న్నారు. ఈ సదస్సులో ఎం.భాస్కరరావు, కె.సుధాకర్, బి.శ్యామల, పి.సూర్యనారాయణ, ఐ.సాగర్, బి.సుజాత, ఎన్.మాధవి, జి.సూర్యకుమారి, ఎం.పద్మ తులసి, ఐవి.రమణమ్మ, డి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న సూర్యనారాయణమూర్తి

పైపులైనుతో పుష్కలంగా తాగునీరు

తాళ్లరేవు : ప్రతి కుటుంబానికి పుష్కలంగా తాగునీరు అందించడానికి మండల పరిషత్తు, పంచాయతీ నిధులతో పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపిపి రాయుడు సునీత అన్నారు. కోరంగి పంచాయతీ పెదబొడ్డు వెంకటయ్యపాలెంలో ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన వాటర్ ట్యాంకుకు, పైపులైన్ పనులకు ఎంపిపి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ నుంచి రూ. 15 లక్షలు, కోరంగి గ్రామపంచాయతీ 15 ఆర్థిక సంఘం నుంచి రూ.8 లక్షల నిధులతో బొడ్డు చిన్న వెంకటయ్య పాలెం కుళాయి చెరువు వద్ద నుంచి బైపాస్ మీదుగా పైప్లైన్ నిర్మాణం చేస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ. ఈ. మారుతీ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెయ్యల మంగేష్, ఎంపిటిసి సభ్యులు పోసియ్య, రత్నకుమారి, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, గ్రామ కమిటీ కన్వీనర్ మల్లాడి శ్రీనివాస్, కోరంగి ఉపసర్పంచ్ కామాడి భైరవమూర్తి, పెయ్యల శ్రీనివాస్, బి.కాటవేణి పాల్గొన్నారు.

నిలిచిన పనులపై దృష్టి పెట్టండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్మార్ట్ సిటీలో నిలిచిపోయిన పనులను సకాలంలో పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు దృష్టి పెట్టాలని కాకినాడ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల సూచించారు. గురువారం కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పాఠశాలలు, రోడ్లు, కెఎంసి భవనం, కన్వర్టిబుల్ స్టేడియం, గోదావరి సైన్స్ సెంటర్, స్కేటింగ్ రింగ్, జిమ్‌ల పనుల పురోగతికి సంబంధించి ఆరా తీశారు. వాటిపై దృష్టి పెట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

ప్రజాశక్తి - గండేపల్లి

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని యల్లమిల్లిలో ఉన్న జెట్టి గ్రానైట్స్ అధినేత శివకుమార్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తునికి చెందిన మదర్ చైల్డ్ సెంటర్ ఆధ్వర్యంలో డాక్టర్ డి.శివ సప్తగిరి సిబ్బంది కలిసి దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తలసేమియా బాధితులకు రక్తం ఎక్కువగా అవసరం అవుతుందన్నారు. ఇలాంటి రక్తదాన శిబిరాలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఒకరు రక్తం దానం చేయడం వల్ల ఇద్దరు ముగ్గురు ప్రాణాలు కాపాడొచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ సప్తగిరి మాట్లాడుతూ సుమారు 30 మంది నుంచి రక్తాన్ని సేకరించామన్నారు. ఆపదలో ఉన్నవారికి దీన్ని అందిస్తామన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి -కరప

గురజనాపల్లి ఎస్‌పిపి జడ్‌పిపి హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు సోషల్ మాష్టారు ఐ.ప్రసాదరావు తయారు చేసిన సోషల్ స్టడీస్ స్టడీ మెటీరియల్ హెచ్ఎం ఎం.సాయిమోహన్ గురువారం పంపిణీ చేశారు. రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ మెటీరియల్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. వివి రమణమూర్తి మాష్టారు మాట్లాడుతూ ప్రతి ఏడూ రెండు విడతలుగా సోషల్ స్టడీస్ స్టడీ మెటీరియల్ ను అందిస్తున్నానని తెలిపారు. ప్రసాదరావు మాష్టారు 58వ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు ఉపాధ్యాయులు తెలిపారు.

దావా సమను

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S. No. 77/2022

Between:

నిమ్మల లక్ష్మీనారాయణ, వగైరాలు -వాద్లు

మరియు

1. నిమ్మల రామారావు
2. నిమ్మల రామకృష్ణ -ప్రతివాద్లు

D-1: నిమ్మల రామారావు, S/o. లక్ష్మీనారాయణ, వయస్సు 85 సంIIలు, పురుషుడు, డో.నెం. 1-164, రంగా విగ్రహం ఎదురుగా, రామాలయం వద్ద, కానూరు, పెరవలి మండలం.

D-2: నిమ్మల రామకృష్ణ, S/o. రామారావు, వయస్సు 66 సంIIలు, పురుషుడు, డో.నెం. 1-167, Retd. Teacher, రంగా విగ్రహం ఎదురుగా, రామాలయం వద్ద, కానూరు, పెరవలి మండలం.

పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా తప్పించుకొనుచున్నందున పై నెంబరు దావాలో సమనును ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయుచున్నారు. కావున మీరు ది. 23-6-2023వ తేదీన స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియపరచనిచో సదరు దావా మీకు పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

వాయిదా తేది: 23-06-2023

కె.వి.వి.సత్యనారాయణమూర్తి
తణుకు — వాద్లు తరపు అడ్వకేట్, తణుకు
ది.06-6-23 — సెల్: 9866601924

NOTICE

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE : KAKINADA

O.S. 170/2010; F.D.P. 10/2019

Between:

Nagavarapu Veera Raghavamma @ Vijaya, W/o. Surya Dakshina Murthy, Aged 52 Years, D.No. 21-1-7, Salipeta, Kakinada. ...Petitioner / Plaintiff

and

1) Mummidi Suryanarayana (Died) and 21 Others ...Respondents / Defendants

To,

8) **Koppireddi Venkata Rao,** S/o. Not Known Aged 51 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
10) **Chintam Kanthamma,** W/o. Not Known Aged 51 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
11) **Ryali Satyanarayana,** S/o. Not Known Aged 47 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
12) **Padala Nagamani,** W/o. Not Known Aged 48 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
13) **Kadali Vaikunta Rao,** S/o. Not Known Aged 42 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
14) **Kadali Ramalamba,** W/o. Vaikunta Rao Aged 42 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
15) **Gajavilli Gangadhara Rao,** S/o. Not Known Aged 62 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
16) **Gajavilli Subba Lakshmi,** W/o. Not Known Aged 54 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
17) **Mirthipati Yogeswara Devi,** W/o. Not Known Aged 47 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
18) **Malisetti Satya Kumar,** S/o. Not Known Aged 48 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
19) **Gollapalli Venkata Rao,** S/o. Not Known Aged 53 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ
20) **Akinapalli Nagamani,** W/o. Not Known Aged 44 Yrs., D.No. 4-108, Madhura Nagar, Kakinada, Kakinada JCJ

Please take Notice that the Petitioner / Plaintiff has filed the above F.D.P. No. 10 of 2019 in O.S. No. 170 of 2010 for partition of the suit schedule properties and other relief's in O.S. No. 170 of 2010 and the same is coming for your appearance on **20-06-2023.** You are hereby directed to appear before the Hon'ble Court either in person or through Advocate on **20-06-2023 at 10-30** am failing which the matter will be decided in your absence.

(By the order of the Court)

N.V. HAYAGRIVA RAO
Kakinada. Advocate, D.No. 21-1-7
Dt. 15-06-2023 Salipeta, KAKINADA

యానాం వార్తలు

దరఖాస్తు పత్రాలు అందిస్తున్న ఆర్ఎఒ

రాయితీ యంత్రాల కొనుగోలు కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని రైతులందరికీ రాయితీపై వ్యవసాయ యంత్రాలు కొనుగోలుకు ఆహ్వానిస్తున్నట్లు వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గణేషన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్ఎఒ మునిస్వామి రైతులకు దరఖాస్తులు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై ట్రాక్టర్, పవర్ టిల్లర్, వరి ఊడ్పు యంత్రం, రోటోవేటర్, డ్రోన్, వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్ ద్వారా పనిచేసే యంత్రాలు రాయితీపై కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పూర్తిచేసిన దరఖాస్తును కార్యాలయంలో అందజేయాలన్నారు. https://agrimachinery.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు

క్రికెట్ టోర్నీ విజేత సి సోల్జర్స్

కొల్లు వర్మ, రేవు భయ్యా చౌదరి జ్ఞాపకార్థం టి10 మెమోరియల్ క్రికెట్ టోర్నీ విజేతగా సి సోల్జర్స్ జట్టు నిలిచింది. మెట్టకూరు ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఈ పోటీలు జరిగాయి. నిర్వాహకులు కె.రోహిత్, సురేష్, నిఖిల్, దత్తు, సాయి మాట్లాడారు. మూడు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నీలో 14 జట్టు పోటీపడ్డాయన్నారు. కెవిఆర్ కనకాలపేట జట్టు, సి సోల్జర్స్ మధ్య ఫైనల్ జరిగింది. సి సోల్జర్స్ జట్టు విజేతగా నిలిచింది. అనంతరం ఎస్ఐ శేరు నూకరాజు, ఎడిపిసి కమిడి ప్రభాకర్, సావిత్రి నగర్ యువత అధ్యక్షులు మల్లాడి రాజు చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీ అందించారు.

రాణి ఝాన్సీలక్ష్మీబాయికి నివాళి

రాణి ఝాన్సీ లక్ష్మీబాయి వర్థంతిని గురువారం సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, సిఐ షణ్ముగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెక్కల అరుణ్‌కుమార్, కొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సిఎస్ రాజీవ్ వర్మ పర్యటన

పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ వర్మ శుక్రవారం యానాంలో పర్యటించనున్నారు. సిఎస్ పర్యటనకు సంబంధించి ఇప్పటికే ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి అధికారులతో సమావేశమై ఏర్పాట్లు చేశారు. యానాంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించనున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, EAST GODAVARI DIVISION

Tenders invited from contractors for NIT No.40/2023-24, Dt:15-06-2023 in 3 Districts (Kakinada, East Godavari & Konaseema) for 1 work Est. Cost varies from Rs.38.00 Lakhs. Last date for receipt of tender Dt:27-06-2023 upto 4:00 PM

Note: For Further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457

Sd/- **V.LAKSHMANA REDDY,** *Executive Engineer, APEWIDC, Kakinada*

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన ఓరుగంటి @ వంగవేటి సింధుజ, భర్త: వెంకట సుధీర్, వయస్సు:30 సం.లు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి మరియు వంగవేటి వెంకట సుధీర్, తండ్రి: నాగేశ్వర రావు, వయస్సు:36 సం.లు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి, ఇరువురి నివాసం:ఇంటి.నెం.5-8,నేలకొండపల్లి గ్రామం & మండలం,ఖమ్మం జిల్లా. సూచనల మేరకు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా డాక్యుమెంట్ నెం.10720/2007, తేది:18-08-2007, నాటి డాక్యుమెంట్ ద్వారా J.V.V.S.S.N వేణు గోపాల్, తండ్రి: లేటు చిరంజీవి రావు, వయస్సు: 40 సం.లు, వృత్తి: సర్విస్, నివాసం: ఇంటి.నెం.1-156/2, చందా నగర్, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా వారి నుండి వల్లూరి పాప, భర్త: లేటు సూర్య మోహన్ రావు, వయస్సు: సుమారు 52 సం., వృత్తి: గృహిణి, నివాసం: H.No.2-35, వల్లూరు గ్రామం, కపిలేశ్వరపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా ఈ దిగువ షెడ్యుల్ లోని స్థిరాస్తి క్రయం పొందినారు. సదరు స్థిరాస్తిని వల్లూరి పాప, భర్త: లేటు సూర్య మోహన్ రావు, గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.2214/2016, తేది:02-03-2016 ద్వారా వారి కుమారుడైన వల్లూరి అశోక్ కుమార్, తండ్రి: లేటు సూర్య మోహన్ రావు,వయస్సు:50 సం.లు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి,నివాసం:ఇంటి.నెం.1-56B-601,ఆర్.టి.సి.కాలనీ,మదీనా గూడా, హైదరాబాద్ -500 050, ప్రస్తుతం: ఇంటి.నెం.4-21-20/2A, గొల్లకుంట, మండపేట,తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ గారికి గిఫ్ట్ చేసినారు. వల్లూరి అశోక్ కుమార్ గారు తూర్పు గోదావరి జిల్లా, మండపేట పట్టణం, గొల్ల గుంట గ్రామం లో గల వారి గృహము నుండి తేది:06-11-2019 నాడు డాక్యుమెంట్ నెం.10720/2007, తేది:18-08-2007 న జిరాక్స్ తీసుకొనుటకు వెళ్ళుతుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున సదరు డాక్యుమెంట్ ను ఎవ్వరికైనా దొరికిన యడల ఈ క్రింది ఫోన్ నెంబర్ (సెల్:73311 42792)కు తెలియపరుచగలరని తేది:09-11-2019 నాడు ఈనాడు తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్ పేపర్ లో ప్రకటన ఇచ్చి యున్నారు. తరువాత వల్లూరి అశోక్ కుమార్ గారు తేది:13-11-2019 నాడు ఆంధ్ర ప్రదేశ్ లోని, తూర్పు గోదావరి జిల్లా, మండపేట పోలిసు వారికి సదరు డాక్యుమెంట్ నెం.10720/2007, తేది:18-08-2007 పోవుట గురించి ధరఖాస్తు నెం.1520480131119 చేసినారు. సదరు దరఖాస్తుకు ప్రతి స్పందనగా, సదరు పోలిసు వారు సదరు డాక్యుమెంట్ నెం.10720/2007, తేది:18-08-2007 దొరకలేదని AP18 68881035 ద్వారా సర్టిఫికెట్ ఇచ్చి యున్నారు.

సదరు స్థిరాస్తిని మా క్లైయింట్లు ఓరుగంటి @ వంగవేటి సింధుజ మరియు వంగవేటి వెంకట సుధీర్ లు వల్లూరి అశోక్ కుమార్ వద్ద నుండి కొనుగోలు చేయుటకు అంగీకరించి, తేది:07-05-2023నాడు అగ్రిమెంట్ చేసుకున్నారు. కావున ఈ క్రయ,విక్రయాలపై, పైన తెలుపబడిన గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.2214/2016, తేది:02-03-2016 మరియు డాక్యుమెంట్ నెం.10720/2007,తేది:18-08-2007లపై ఎవరికైననూ అభ్యంతరాలు ఉన్న యెడల నేటి నుండి 07 రోజులలోపు ఈ క్రింద చిరునామాకు తెలియజేయగలరు. లేని యెడల నా క్లయింటు ఈ క్రయ,విక్రయాలపై ఎలాంటి ఆక్షేపణలు, అభ్యంతరాలు లేవని తలచి, అట్టి షెడ్యూలు ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. కావున ఆ తరువాత వచ్చు అభ్యంతరాలు, ఆక్షేపణలు ఏవియూ చెల్లనేరవు.

షెడ్యూలు ఆస్తి

గ్రేటర్ హైదరాబాద్ నగర మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, చందానగర్ (గంగారం) రెవెన్యూ, సర్వే నెం. 315/1 ఇంజినీర్స్ ఎనక్లేవ్ లో గల ఇంటి.నెం.2-132/5/13, మనుసదన్ అపార్ట్మెంట్ లోని మూడవ అంతస్తు లోగల ఫ్లాట్ నెం.304 గా ఉన్న స్థిరాస్తికి హద్దులు: తూర్పు: ఆకాశం ,దక్షిణం: ఆకాశం, పడమర: 6-6 వెడల్పు గల కారిడార్, ఉత్తరం: ఫ్లాట్ నెం.303.

ఎన్.శ్రీనివాసు, అడ్వకేట్,
డోర్ నెం.1-70, చిన్నవీధి, పొడగట్లపల్లి, రావులపాలెం-533238
ఈస్ట్‌గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్ : 9440020041.